

# సాహితీ పిపాసి



శ్రీరంగాచారి సభాప్రాంగణానికి వచ్చేసరికి సీట్లు కరువయ్యాయి. అదొక మహాసభ! సాహిత్య మహాసభ! శ్రీనవ్యశ్రీ గారి నవలా రాజాన్ని 'సాహితీ పిపాస' సభ్యులు ఆరోజు ఆవిష్కరిస్తున్నారు లోకానికి.

శ్రీరంగాచారికి సాహిత్యానికి ఆమడదూరం! కాని ఈ మధ్య కొంచెం కొంచెం నాగరికత నేర్చుకుంటున్నాడు. పైసా పోతే ప్రాణం పోతుందనుకునే రకం! కాని ఈమధ్య నడమంత్రపు సిరి తగిలి రంగిగాడు కాస్తా రంగాచారిగా ఎదిగిపోయాడు.

పాశ్చాత్య దేశాల్లో మరి మనిషిని ఎలా గౌరవిస్తారో తెలియదు కాని- సగటు భారతదేశంలో అందునా అంధా దేశంలో -సారీ ఆంధ్రదేశంలో - మనిషికి గౌరవాన్ని కొలిచే సాధనం అతగాడి అస్తి ! జాస్తిగా ఆస్తి ఉన్న మల్లిగాడు మల్లయ్య దొరగా గాని మల్లేశ్వరరావు బహుద్దూరుగా గాని గౌరవించబడుతున్నాడు. పొట్ట పొడిచినా అక్షరం ముక్కరాని అంట్లవెధవైనా మద్దిగాడు మద్దిలేటి స్వామిదొర అయిపోతున్నాడు - నాలుగు రాళ్ళు వెనకేసుకునే సరికి.

మరి రంగిగాడు కాస్త రంగాచారిగా మారిపోవడం వలన ఆ హోదాను నిలబెట్టు కోవాలిగా - పెద్దలు ఎలా మెసలుకుంటున్నారో గమనిస్తున్నాడు. వాళ్ళకు మల్లే అప్పుడప్పుడు సెంటు కొట్టుకుంటున్నాడు - నలగని బట్టలు వేస్తున్నాడు. బీడీ మానేసి సిగరెట్టు కాలుస్తున్నాడు. అవసరం లేకపోయినా నలుగురు చూస్తున్నప్పుడు ఆటోలో పోతున్నాడు.

అప్పుడప్పుడు గుళ్ళు గోపురాలకు నూటపదహార్లు దానం చేసి ఆ రసీదును తనకు తెల్సిన వాళ్ళకు వెయ్యిసార్లు చూపిస్తున్నాడు. ప్రస్తుతం తనుంటున్న కొట్టాన్ని వదిలేసి టౌనులో ఓ పదిహేను వందలకు ఓ ప్లాటు అద్దెకు తీసుకున్నాడు ఇలా చెప్పుకుంటూ పోతే మనం కథ తప్పిపోతాం.

ఓ మహానుభావుడు ఎవరో రంగిగాడికి సారీ రంగాచారికి 'మడిసికి గొడ్డుకు తేడా కూసింత కళాపోసన' అని చెప్పేశారు- దాంతో తన దినచర్యలో భాగంగా ఎక్కడన్న సభలు - సన్మానాలు జరిగితే తప్పకుండా హాజరవుతున్నాడు.

ఈ మధ్యే కొనడం అలవాటు చేసుకున్న ఓ పేపరులో ఆరోజు ఓ ఫోటో - ఫలానా నవ్యశ్రీ నవలారాజం ఆవిష్కరణ అన్న న్యూస్ చదివి దిమ్మెరపోయాడు.

రంగాచారి దిమ్మెర పోవడానికి కారణం సదరు నవ్యశ్రీని అతగాడు తన పూర్వాశ్రమం కొట్టం పక్కింటిలో పోరంబోకుగా తిరిగే జులాయిగాడైన సుబ్బిగాడిగా గుర్తించడమే!

సదరు సుబ్బిగాడు తనకు తెలియకుండా యింతటి వాడై పోవడమేమిటి - అతగాడికి సన్మానమేమిటి - ఆ బహిష్కరణ సభ ఏమిటి అని ఆశ్చర్యపోయి - ఖంగుతిని - ఆ వైనం కనుక్కుందామని తన లెవలు పెంచుకుందామని ఖద్దరు లాల్చీ, ఖద్దరు పంచె గట్టుకుని సదరు సభకు విచ్చేశాడు.

రంగాచారిని చూసి ఓ కుర్రాచారి లేచి నిలబడి సీటు యిచ్చాడు. హుందాగా తలాడించి కూచున్నాడు.

సభ ప్రారంభమైంది ఇండియన్ పంక్చువాలిటీ ప్రకారం ఓ గంట ఆలశ్యంగా.

ఎవరో నవ్యశ్రీని ఆకాశానికి ఎత్తేశారు - అలా రాశాడు - ఇలా రాశాడు అని. ఇతగాడు ఆంధ్రలో పుట్టాల్సినవాడు కాదు - ఏ అమెరికాలోనో - ఆఫ్రికాలోనో పుట్టాల్సిన వాడని తేల్చాడు, ఓ అభిమాని కమ్ సాహితీ పిపాసి - సాహితీ పిపాస సెక్రటరీ!

ఆ తరువాత నవ్యశ్రీ నవలారాజం 'చదవక పోతే నీ ఖర్మ' ను ఆ పట్టణ పురప్రముఖ వ్యాపారవేత్త శ్రీ సుదర్శనం గారు (గిట్టని వాళ్ళు అతగాడు ఒకప్పుడు సినిమా హాళ్ళ దగ్గర బ్లాకుల్లో టికెట్లు అమ్మేవాడని - జేబులు కత్తరించే వాడని అంటూ వుంటారు- శ్రీ కృష్ణపరమాత్మ దంతటి వాడికే నిందలు తప్పలేదుగా మరి) రిబ్బను విప్పదీసి, రిబ్బను మడిచి జేబులో పెట్టుకుని - అట్ట పెట్టె చింపి - పుస్తకాల్ని బయటకు తీసి కొన్ని ప్రేక్షకుల మీదకు విసిరేసి - కొన్ని సభని అలంకరించిన పెద్దలకు పంచి - ఆవిష్కరించారు.

చప్పట్లు ఆకాశాన్ని తాకాయి. ఫ్లాష్‌లు క్లిక్కుమన్నాయి. "నవ్యశ్రీ గారు భావితరాల కవి అని నా అభిప్రాయం ! అంతకుముందు వీరురాసిన నవలలు చదివాను కాని - కాని నాకు ఒక్కముక్క అర్థం కాలేదని గర్వంగా చెబుతున్నాను-ఆయన రాసింది కవిత్వమో - వచనమో - కవచనపచనమో - గ్రాంధికమో- గ్రామ్యమో నాకు అర్థం కాలేదు అని మనవి చేసుకుంటున్నాను. నా బోటి అజ్ఞానులకు అర్థం గానంత మాత్రాన నవ్యశ్రీ గారి విలువ ఏమాత్రం తగ్గదు - ఆ మాటకొస్తే ఐన్‌స్టీన్ గారు బ్రతికుండగా ఆయన సాపేక్ష సిద్ధాంతం అర్థం చేసుకున్న వాళ్ళు అయిదుమంది కూడ లేరేమో !" అని ఓ సాహితీ పిపాసి - మైకు నాపి సెలవిచ్చాడు.

కరతాళ ధ్వనులు మిన్నుముట్టాయి.

ఓ కవిగారు లేచి నవ్యశ్రీని తన కవితా కుసుమాలతో అలంకరించారు. ఆ కవిగారు చెప్పిన వాక్యాలు ఒక్కముక్క కూడా రంగాచారికి అర్థం కాలేదు.

అలా ఒక్కొక్కళ్ళు నవ్యశ్రీని అభినందిస్తూ పోయారు.

ఇక రంగాచారి ఉండబట్టలేక పోయాడు. సభలో మాట్లాడ్డం కూడ తన లెవలుకు సరిపోతుందనుకున్నాడు. తను పరుగెత్తుకుంటూ వచ్చి మైకు పట్టుకున్నాడు.

" సభను అలికిన పెద్దలకు - కూకున్న పిన్నలకు నా దండాలు! నా పక్కింటి కుర్ర సన్నాసి యింత పెద్దోడు అయినందుకు నేను హ్యాపీ అగుతున్నాను. మనోడి పుస్తకాలు వాడికే అండర్‌స్టాండు కానట్టుంది... నా స్టాండు ఏటంటే - అతగాడు కూసింత అరదమయ్యేట్టు రాస్తే బాగుంటాదని - నా బోటిగాళ్ళు సతికి బాగుపడతారని - మీ అందరికి నా అరదండాలు! నో మెన్షన్లు-" అని ఉరుక్కుంటూ వచ్చి తన కుర్చీలో కూలబడ్డారు. రంగిగాడు ఈ మధ్య నాలుగైదు ఎంగిలిపీసు పదాలు పట్టుకున్నాడు. తనకూ ఆ ఎంగిలిపీసు వచ్చని అప్పుడప్పుడు వాడుతుంటాడు, అర్థం తెల్సినా తెలియకపోయినా.

నవ్యశ్రీ చిరునవ్వులతో తనకు జరిగిన సన్మానానికి వినయంగా సమాధానం చెప్పాడు - చివరగా -

" శ్రీరంగాచారిగారు అర్థం అయ్యేట్లు రాయమన్నారు - కాని నేను అంతకంటే రాయలేను - వేదాలు చదవాలని ఇంగ్లీషోడు సంస్కృతం నేర్చుకున్నాడు. అలాగే పాఠకులు - నా భాష నేర్చుకోవాలి! ఇకపోతే - నేను నాకోసం రాసుకుంటున్నాను. ఇంకోళ్ళకు అర్థం కావాలని - వాళ్ళు మెచ్చుకోవాలని రాయడం లేదు. అందుకే 'చదవకపోతే మీ కర్మ' మీ కర్మకే వదిలేస్తున్నా! మీ అభిమానం వుంటే ఇలాంటివి నెలకొకటి రాసి పడేస్తానని హామీ ఇస్తున్నాను". అని రాజకీయ నాయకుడి లాగా వాగ్దానం కూడ చేసేశాడు నవ్యశ్రీ.

సభ విజయవంతంగా ముగిసింది.

సభకు విచ్చేసిందానికి రంగాచారికి ఓ నవలా రాజాన్ని ఫ్రీగా సభా నిర్వాహకులు యిచ్చేశారు కూడా ! చూడ ముచ్చటగా ఉంది.

ఇంటికిపోయి పేజీ తెరిచి చూస్తే ఏమీ అర్థం కావడం లేదు. చూస్తే తను చిన్నప్పుడు నేర్చుకున్న తెలుగు అక్షరాలే - కానీ - భావాలు మటుకు కుదరడం లేదు. ఓ అరగంట ప్రయత్నం చేసి తన చిన్న బుర్రకు అది లాభం లేదని తెల్సుకుని - ఓ మాత్ర మింగి పడుకున్నాడు.

తను కూడ కవి అయిపోవాలని కలలు కనడం మొదలెట్టాడు.

నల్ల ఆవు తెల్లపాలు యిచ్చును.
తెల్ల పాలు నల్ల బర్రె కూడ యిచ్చును.

అంటూ వగైరా వగైరా కవిత్వాలు రాయడం మొదలెట్టాడు. ఎవరో చెప్పారు రంగాచారికి కోహినూరు వజ్రానికి కూడ సాన బెట్టంది గుర్తింపురాదని.

అందుకని తనకు గుర్తింపును తెచ్చి పెట్టే సాహితీ విమర్శకుడి కోసం వెతకసాగాడు.

ఆ క్రమంలో కస్తూరి అన్నయ్య బలైపోయాడు. ఆరోజు రంగాచారికి కవితలు చదవంగానే వాష్‌బేషిన్ దగ్గరకు పోయి తిన్న అన్నాన్ని కక్కుని వచ్చాడు.

" ఎలా వుంది మన సాహిత్యం !" రంగాచారి అడిగాడు.

" ఆ బాగుంది - నా పైత్యం తగ్గింది." కస్తూరి అన్నయ్య నీరసంగా చిన్నగా చెప్పాడు.

" అద్గది ! మనం ఏం రాసినా మడిసిని అతలాకుతలం చేసి పారెయ్యాల - ఓ మారు ఏటి ఈ బతుకు అని ఆలోచన చేయించాల!" రంగాచారి యిప్పుడిప్పుడే సాహిత్య సభల్లోని ఉపన్యాసాల్ని ఒంటికి పులుముకుంటున్నాడు.

'లావొక్కింతయు లేద'నుకుని కస్తూరి అన్నయ్య రంగాచారిని దారి మళ్లించదల్చు కున్నాడు.

" చారి ! నీ కొట్టం అమ్ముతావా?" కస్తూరి చిన్నగా అడిగాడు.

" ఏదీ అమ్ముదామంటే ఒక్క గాడిదా రాలేదు." చెప్పాడు రంగాచారి.

కస్తూరి అన్నయ్యకు అనుమానం వచ్చి ఎదురుగా కన్పిస్తున్న అద్దంలో తన మొహం చూసుకున్నాడు - గార్ధభ లక్షణాలు ఏవీ కనబడలేదు. కార్యసాధకుడు యిటువంటి చిన్న చిన్న విషయాలు పట్టించుకో కూడదని నిశ్చయించుకున్నాడు.

" మా ఆవిడ స్థలం కొనమని ఒకటే పోరు పెడుతున్నది. నాకెందుకో నువ్వు గుర్తుకొచ్చావు. ఎలాగూ నవ్యశ్రీ ప్రక్కన నువ్వు యిల్లు కట్టలేవు కదా - పైగా ఉండలేవు గదా - నా కన్నా అమ్ముతావేమోనని".

" ఔ !! ఆ పోరంబోకు వెధవ అదేదో రాస్తున్నప్పటి నుండి ఆవాడ జనాలకు నిద్ర సరిగా రావడం లేదుట ! సరే - నువ్వు నాకు పరాయివాడివా - నీకైతే సెంటు యాభైకి యిస్తాను- అక్కడ అరవైకూడ నడుస్తున్నది". చల్లగా చెప్పాడు రంగాచారి.

" అవ్వ ! అది ఎప్పటి మాట ! నవ్యశ్రీ వెలుగులోకి వచ్చింతర్వాత ఆ ఏరియా రేట్లన్నీ పడిపోయాయిగా - అంతకు ముందు సెంటు అరవై వేలు హాట్‌కేకుల్లా పోయినవి- ఇప్పుడు ముప్పైకి పోవాలన్నా చాలా కష్టంగా ఉంది". అన్నయ్య కస్తూరి ఉవాచ.

గతుక్కుమన్నాడు చారి రంగా ' ఓరి వీడి దుంపతెగ వీడిక్కూడ తెల్సిపోయింది అని విచారించాడు. బుద్ధి తక్కువై ముందు అమ్మలేక పోయిందానికి బాధపడ్డాడు.

" సరే ! అంతగా అడుగుతున్నావు కాబట్టి నలభై చేసుకో ?" మొహం వ్రేలాడేసుకుని చెప్పాడు.

" అబ్బే ! ముప్పైకి పైన ఒక్క పైసా పోదు -"

" ఊహూ ! నాకు గిట్టుబాటు కాదు - కనీసం ముప్పై అయిదు అన్నా యివ్వు !" బేరం పెట్టాడు బేలగా.

" ఓర్నీ ! బాగా ఆలోచించుకో - ఇంకో నెల్లో నవ్యశ్రీ గారి ఆరో నవల 'అర్ధరాత్రి అంకమ్మ శివాలు' విడుదల అవుతుందిట - ఆ తర్వాత సెంటు ఇరవైకి యిచ్చినా తీసుకునే


నిరాహార దీక్ష
మనం దీక్షలో కూర్చున్నామని....
నా భార్యకు ఫోన్ చేశా! పిల్లవాళ్ళను
తీసుకుని వస్తోంది! దీక్ష
విరమింప చేయడానికి!
ఇదు సెకండ్లు ఓర్చుకో!
స్టార్ హోటల్‌కి వెళ్దాం!!
ఏవిఎమ్.


పావలా వడ్డీకి, 75 కోట్లు మా బంధువులందరికి లోన్లు
ఇచ్చాం! వాళ్ళు మీకు అప్పిస్తారు
ఏవిఎమ్


ఏమంటున్నాడు
నీ సుపుత్రుడు..!?
ఆ- చిన్నప్పుడు అన్నం
తినడానికి ఏడ్చేవాడు..
ఇప్పుడు అన్నం
నాకు పెట్టడానికి
ఏడుస్తున్నాడు!!
AVM

వాడుండడు". భయపెట్టాడు కస్తూరి అన్నయ్య.

కంగు తిన్నాడు రంగాచారి. ఈ విషయం అతగాడికి కొత్త ! అన్నయ్య అన్నట్లు జరిగితే నెత్తిన గుడ్డేసుకు పోవాలి ! ప్లేగు వచ్చిన ఇంటిని - కవి పక్కనున్న యింటిని గ్రక్కున వదలమని ఎవరో చెప్పినట్లు అతడికి గుర్తుకొచ్చింది.

షాక్ తిన్న రంగాచారి మొహం మీదకు చెంబుడు నీళ్ళు జల్లాడు అన్నయ్య కస్తూరి! అప్పుడే ఓ గబ్బిలం కీచుమంటూ ఎగురుకుంటూ పోయింది.

" సరే అన్నయ్య! నేను కొత్త బిజినెస్‌లో సెట్టప్పు అవుదామనుకుంటున్నాను. నాకు అవుసరం ఉంది దుడ్డులతో ! అలాగే కానీ ! నేను తింటే ఒకటీ - నువ్వు తింటే ఒకటీనా !" అంటూ లోపాయి కారీగా ఒప్పందానికి వచ్చేశాడు.

ఒక శుభముహూర్తాన కొట్టందగ్గరికి వచ్చారు. స్థలమంతా పిచ్చి చెట్లతో నిండిపోయి ఉంది. కొట్టం కూడ కూలబోతూ ఉంది.

" ఓర్నాయనో ! ఇది శుభ్రం చేయడానికే వేలకు వేలు అయ్యేట్లుంది!" వాపోయాడు అన్నయ్య కస్తూరి.

" ఎందుకు అన్నయ్యా ! ఇంత చిన్నదానికి అంత పెద్దగా యిది అయిపోతున్నావు- నువ్వు చూస్తూ ఉండు - ఓ గంటలో క్లీన్ చేయిస్తా !" అభయం యిచ్చాడు కృష్ణపరమాత్మ లాగా - రంగాచారి.

అటుగా పోతున్న ఇద్దరు పొట్టెగాళ్ళను పిల్చి కొడవళ్ళతో గడ్డిని, చెట్లను నరకమన్నాడు. చకచక ఓ రెండు గంటల్లో కుప్పగా నరికి పడేశారు ఓ డబ్బా కిరసనాయిలు తెప్పించి ఆకుప్ప మీద గుమ్మరించాడు. విసిరాడు ఓ అగ్గిపుల్ల ! భగ్గున మండింది మంట!

" రంగిగ్గా ! నువ్వందుకే రంగాచారివి అయ్యావు- నేను - ఇంకా అన్నయ్యగానే ఉండిపోయాను". అనుకున్నాడు కస్తూరి అతని వ్యాపారం తెలివి తేటలకు.

క్షణాల్లోనే మంటలు ఉవ్వెత్తున పైకి లేచాయి, చుట్టు పక్కలకు వ్యాపించాయి. అదృష్టం కొద్దీ ఒక పక్కన - వెనుక ఇళ్ళు లేవు - ముందు రోడ్డుమీద అంటుకునేవి లేవు. ఎటొచ్చీ ఇంకో ప్రక్క నవ్యశ్రీ గారిల్లుంది.

గాలికి ఊగుతూ మంటలు నవ్యశ్రీ గార్ని స్పర్శించాలని ఆరాటపడుతున్నాయి. మధ్యలో చిన్న ప్రహరీ గోడ... గోడనానుకుని చక్కటి ఇల్లు !

భయంకరంగా లేచిన పొగ గాలివాటంకు నవ్యశ్రీ గారింటిని చుట్టుముట్టింది !

" బుద్ధి లేదు. ఎవడ్రావాడు మంట పెట్టింది!" ఉగ్రరూపం ధరించి కర్ర చేత్తో పట్టుకుని నవ్యశ్రీ బయటకు ఉరుక్కుంటూ వచ్చాడు.

చిద్విలాసంగా నవ్వాడు రంగాచారి.

" అదేంటి నవ్యశ్రీ గారి చేతిలో కలం పోయి కర్ర వచ్చింది?" అడిగాడు వ్యంగ్యంగా.

" ఓహో ! ఇది నీ బుద్ధిమాలిన పనా ! అలా చూస్తూ ఊరుకుంటావేంటి! నీళ్ళు తెచ్చి గుమ్మరించు. ఏమేవ్ ! మన బోర్ పంపు ఆన్ చేసి గొట్టంతో మంటలపైన నీళ్ళు కొట్టండి". ఇంట్లోకి చూస్తూ హుకుం జారీ చేశాడు.

" ఒరే రంగీ ! బుద్ధి ఉందా! మంటలు పెట్టడానికి" పైపైకి వస్తూ అరిచాడు.

" నువ్వెవరివి చెప్పడానికి – నా స్థలంలో నేను మంట పెట్టుకున్నా !" రంగాచారి బిక్కమొహం వేసుకుని ఎదురించాడు.

" మూర్ఖుడా ! నీ స్థలంలో మంట పెడితే ఆ మంట ఎక్కడికి పోతుంది– ఆ పొగ ఎక్కడికి పోతుంది–పక్కయిళ్ళకు వ్యాపించదూ?" నవ్యశ్రీ ఆవేశంతో అతని చెంప పగులగొట్టాడు.

రంగిగాడు బిత్తరపోయాడు ఈ ఊహించని సంఘటనకు. నవ్యశ్రీ అంత పని చేస్తాడని అతను అనుకోలేదు.

అన్నయ్య కస్తూరి ముందుగా తేరుకున్నాడు. జరిగిందానికి అతనికి చాలా కోపం వచ్చింది. తనకమ్ముతున్న స్థలం – తనకోసం శుభ్రం చేస్తుంటే ఈ మానవాధముడు అడ్డుపడుతాడా?

" మిష్టర్ ! బికేర్‌ఫుల్ ! నిన్ను జైల్లో పెట్టిస్తా ఇంకో సారి చెయ్యి చేసుకుంటే ! హోల్డ్ యువర్ టంగ్ అండ్ హ్యాండ్ ! ఖబడ్దార్ !"


ఈ సారి నవ్యశ్రీ స్టన్ అయిపోయాడు. ఓ అనామకుడి కోసం – ఓ పేరున్న విమర్శకుడు తనంతటి మహా రచయితతో గొడవ పడటమా!

" నేనెవరో నువ్వు మర్చిపోయినట్లున్నావు?" వ్యంగ్యంగా అడిగాడు.

" లేదు మిష్టర్ నవ్యశ్రీ ? నీ ఆత్మతృప్తి కోసం రచనలు చేస్తున్నానని ప్రగల్భాలు పలుకుతావు. నీ స్థాయికి పాఠకులు ఎదగాలని ఆజ్ఞాపిస్తావు. కాని నీ ఆత్మతృప్తి కోసం రాసుకున్నప్పుడు వాటిని అచ్చేసిన ఆబోతులా సమాజం మీదకు ఎందుకు వదలాలి? నీ బోడిరచనల వలన సమాజం ఎంత దిగజారిపోతున్నదో అర్థమైందా నీకు ! ఈ రోజు నీ పక్క స్థలంలో మంటలు లేస్తే తగులాటకు వస్తున్నావు – మంటలు ఆర్పమంటున్నావు – మరి నువ్వు సమాజానికి పెట్టే మంటలు ఎవరు ఆర్పాలి ! నువ్వు సమాజంలో ఒక భాగానివి ! సమాజానికి లోబడే – దాని అభ్యున్నతికోసమే చేతనైతే రచనలు చేయాలి – లేక పోతే మానుకోవాలి!" దులిపేశాడు అన్నయ్య.

నవ్యశ్రీ బిత్తరపోయి పెండ్లాం అందించిన బకెట్ నీళ్ళను తనమీద గుమ్మరించుకున్నాడు.

తేరుకున్న రంగిగాడు ఫెడల్ మని నవ్యశ్రీ చెంప వాయించాడు.


వచ్చే సంక్రాంతి కి
పెట్రోలు, లీటరు
వంద రూపాయలకే
అమ్మే
ఏర్పాటు
చేస్తాం!!
ఆయిల్ కంపెనీలు
ఏవిఎమ్.
ఫిబ్రవరి 30,31 తేదీలలో తీవ్రవాద దాడులు జరిగే
అవకాశం వున్నదని -- అన్ని రాష్ట్రాలనూ అప్రమత్తం
చేస్తూనే
వున్నాం!!
ఏవిఎమ్.
మీరడిగిన పాతికలక్షల పాలసీ
చేయిస్తా..కానీ..మీరు,బస్సు..
రైలు, విమానం, కారు
ఎక్కకూడదు
ఏజెంట్
ఎవిఎమ్